

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

మంగళవారం
3-12-2024
పేజీలు 5

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


## అధైర్యం వద్దు.. అండగా ఉంటాం

### సౌదీలో చిక్కుకున్న శ్రీకాకుళం వలస కార్మికులతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. -బాధితులతో ఫోన్లో మాట్లాడిన కేంద్ర మంత్రి






శ్రీకాకుళం, డిసెంబర్ 2, మేజర్ న్యూస్

పొట్ట కూటి కోసం విదేశాలకు వెళ్లి, యాజమాన్యాల చిక్కుకున్న వలస కార్మికులకు అండగా ఉంటామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు భరోసా కల్పించారు. బాధితులందరినీ స్వదేశానికి తీసుకు వచ్చేలా కేంద్ర విదేశాంగ శాఖపై ఒత్తిడి తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట, వజ్రపుకొత్తూరు, నందిగాం, ఒడిశాలోని గంజాం జిల్లాకు చెందిన దాదాపు 30 మంది వలస కార్మికులు సౌదీ వెళ్లి, చిక్కుకున్న విషయం తెలిసిందే. 2 నెలలు పని చేసినా సంబంధిత యాజమాన్యం జీతాలు చెల్లించకపోవడం, గత 4 రోజులుగా తిండి కూడా లేకపోవడంతో వారంతా అల్లాడిపోయారు. బాధిత కుటుంబాల ద్వారా సమస్యను తెలుసుకున్న ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్.. ఢిల్లీలో పార్లమెంటు సమావేశాల్లో ఉన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మిగతా 2లో

## దూసుకొస్తున్న 'మెట్రో రైల్'..!



### తొలి దశ డీపీఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం

విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన తొలి దశ డీపీఆర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. విశాఖలో తొలి దశలో 46.23 కి.మీల మేర మూడు కారిడార్లు నిర్మించాలని నిర్ణయించింది. విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు దాదాపు 34.4కి.మీల మేర ఒకటో కారిడార్‌బీ గురుద్వార్ నుంచి పాత పోస్టాఫీస్ వరకు (5.08కి.మీల మేర) రెండో కారిడార్ మిగతా 2లో

## నక్కపల్లిలో మోడల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు..



### స్థల పరిశీలన చేసిన హెూం మంత్రి వంగలపూడి అనిత

నక్కపల్లి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

పాయకరావుపేట నియోజకవర్గానికి కేంద్రమైన నక్కపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను సామర్థ్యం పెంచుతూ ఒక మోడల్ పోలీస్ స్టేషన్‌గా నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. ఆ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన అవసరమైన స్థల పరిశీలన సోమవారం మండల కేంద్రమైన నక్కపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పోలీస్ క్వార్టర్స్ మిగిలి ఉన్న ప్రాంగణాన్ని ఆమె పరిశీలించారు. అందుకు సంబంధించిన భూమి వివరాలను సీఐ కే.కుమార్ స్వామిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోనే హైవే ప్రాంతం ఎక్కువ గలిగిన పోలీస్ స్టేషన్లు కసింకోట నక్కపల్లి ప్రాంతాలని అటువంటి ఈ ప్రాంతాల్లో మోడల్ పోలీస్ స్టేషన్ అవసరమైనదని ఆమె అన్నారు. అందుకోసమే నక్కపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్ ను మోడల్ పోలీస్ స్టేషన్‌గా తీర్చిదిద్దేందుకు నిర్మాణం చేపట్టనున్నామని చెప్పారు. ఇప్పటికే నక్కపల్లి మండలం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని భవిష్యత్తు కాలం అంతా నక్కపల్లి వైపే ఉంటుందని దానిలో భాగంగా పూర్తిస్థాయిలో రక్షణ అవసరమై ఉన్నది కనుక సమర్థవంతమైన పోలీస్ స్టేషన్ను అందుకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె చెప్పారు. కొద్ది రోజుల్లో దీని నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామని ప్రస్తుతం అవసరమైన స్థలాన్ని పరిశీలించడం జరిగిందని ఆమె చెప్పారు. ఈ స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలు తాసిల్దార్ ఆర్ నరసింహ మూర్తికి మిగతా 2లో

## లక్ష్యాలు పూర్తిచేయాలి



అనకాపల్లి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

గృహనిర్మాణశాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖలు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో గృహనిర్మాణశాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో గృహనిర్మాణాలు, హౌసింగుకాలనీలలో మౌళిక సదుపాయాలు, జెజె ఎంపనులు, వ్యక్తిగత మరుగుదొడ్లు, అంగన్వాడి సెంటర్లలో మరుగుదొడ్లనిర్మాణం, నీటి సరఫరా ఏర్పాటు వంటి నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షచేసారు. సమీక్షా సమావేశంలో గత వారం రోజులలలో మిగతా 2లో

### అర్జీలు వచ్చిన 48 గంటలలోపు ఓపెన్ చేసి

## అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలి

### అర్జీలు పునరావృతం కాకుండా అర్జీదారులతో అధికారులు స్వయంగా మాట్లాడాలి -ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 211 విజ్ఞప్తులు : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్'లో వచ్చిన అర్జీలను 48 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్‌తో పాటు మిగతా 2లో

## టీబీ నిర్మూలనకు 100 రోజుల ప్రచార కార్యక్రమం

### 7న జిల్లా నుంచే విస్తృత ప్రచార కార్యక్రమానికి శ్రీకారం : కలెక్టర్ డా.అంబేద్కర్

విజయనగరం బ్యూరో, డిసెంబరు 2, మేజర్‌న్యూస్

క్షయ వ్యాధి (టిబి) నిర్మూలనకు రాష్ట్రవ్యాప్తంగా 100 రోజుల విస్తృత ప్రచార కార్యక్రమానికి విజయనగరం జిల్లా నుంచే శ్రీకారం చుట్టనున్నారు. ఈ కార్యక్రమాన్ని డిసెంబరు 07న ప్రారంభించి మార్చి 17 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమానికి సంబంధించి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎన్‌జీఓలు, వైద్యాధికారులతో కలెక్టరేట్లో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, టిబి వ్యాధిని రాష్ట్రం నుంచి నిర్మూలించడానికి ప్రభుత్వం ఈ భారీ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని



చెప్పారు. దీనిలో భాగంగా వివిధ శాఖల సమన్వయంతో విస్తృత ప్రచారం నిర్వహించి, టిబి వ్యాధిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిలో భాగంగా ఈనెల 7వ తేదీన జిల్లాలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని, దీనిలో ప్రజాప్రతినిధులు, మిగతా 2లో

## క్రీడల్లో మెరవాలి.. పతకాలు సాధించాలి

### గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



2లో

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు



గజపతినగరం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక ఏరియా ఆసుపత్రి నిర్మాణాలను, ప్లాన్‌ను ఆయన పరిశీలించారు. ఎన్‌సిసి కాంట్రాక్టరుతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి పాలనలోనే వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని రూపకల్పన చేసి నట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం రూ.కోటి 30 లక్షలతో నిర్మిస్తున్న మొదటి బ్లాక్‌ను పూర్తిగా మౌలిక సదుపాయాలతో మార్చి మిగతా 2లో

## వర్మీ కంపోస్టు విక్రయాన్ని ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



2లో

### తీరప్రాంతాల్లో పరిరక్షణకై

## ప్రక్క దేశాలతో సమన్వయం




### ఈఎన్‌సి వైస్ అడ్మిరల్ రాజేష్ పెన్దార్కర్

విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

తూర్పు నౌకాదళం మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని తూర్పు నౌకాదలాధిపతి వైస్ అడ్మిరల్ రాజేష్ పెన్దార్కర్ తెలిపారు. నేవీ డే వేడుకలు పురస్కరించుకొని సోమవారం తూర్పు నౌకాదళం ఆఫీసర్స్ మెస్‌లో నౌకాదళ ఉన్నతాధికారులతో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నౌకాదళ చరిత్రలో తొలిసారి నేవీ డే వేడుకలను ఒడిస్సా రాష్ట్రంలో పూరి మెరైన్ బీచ్‌లో రాష్ట్రపతి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖ వాసుల కోసం జనవరి 4 ఆర్కే బీచ్ వేదికగా నేవీ డే ఆపరేషన్ డెమో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా మిగతా 2లో

## గంజాయి వ్యాపారుల ఆస్తులను జప్తు చేస్తాం..

### విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి



విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

విశాఖపట్నం రేంజ్ పరిధిలో గంజాయి వ్యాపారుల ఆస్తులను జప్తు చేయుటకు ఇంత వరకు ఆస్తుల గుర్తింపులో సాధించిన పురోగతిని రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి సోమవారం జూమ్ మీటింగ్ నిర్వహించి సమీక్షించారు. గంజాయి వ్యాపారుల ఆస్తులను గుర్తించి, వాటిని జప్తు చేస్తామన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గంజాయి కట్టడికి తీసుకుంటున్న కఠిన మిగతా 2లో



## అధైర్యం వద్దు.. అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన బాధిత కార్మికులతో సోమ వారం మాట్లాడారు. అందరినీ సురక్షితంగా స్వదేశానికి తీసుకు వచ్చేలా కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ను కలిసి, ఒప్పిస్తానని ప్రకటించారు. అలాగే భారత ఎంబసీ కార్యాలయానికి సమస్యను చేరవేసి ఆహారం, ఇతర ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. దీంతో ఎంతో ఉపశమనం లభించిందని బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

# నక్కపల్లిలో మోడల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు..

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని ఆదేశించారు. ఆమెతోపాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, టిడిపి నాయకులు కల్లేపల్లి వెంకటపతి రాజు, అడ్డూరి లోవరాజు, దార్ల కృష్ణ, వైబోయిన వెంకటరమణ ,మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ( కేవీ), దేవవరపు లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు, పెద్దిరెడ్డి రమేష్, కక్కిరాల సురేష్, అల్లాడ తాతారావు, సన్యాసిరావు నాగిరెడ్డి వెంకటరమణ, జనసేన నాయకులు పాము గణేశ్వరరావు, కోసూరి నాని బాబు తదితరులు ఉన్నారు.

## లక్ష్యాలు పూర్తిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సాధించిన లక్ష్యాలను సమీక్షించి గృహనిర్మాణాలలో పురోగతిపై సంతృప్తివ్యక్తంచేసారు. నెలవారీ లక్ష్యాల చేదనలో ప్రతి వారం నిర్మాణపనులు పురోగతి సాధించాలని తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా శాఖకు సంబంధించి హౌసింగుకాలనీలలో తక్షణం నీటి సదుపాయం కల్పించవలసిన అవసరం ఉందని గృహనిర్మాణశాఖతో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలని తెలిపారు. జెజెఎంపనులు, వ్యక్తిగత మరుగుదొడ్లు, అంగన్వాడి సెంటర్లలో మరుగుదొడ్లునిర్మాణం, నీటి సరఫరా ఏర్పాటు నిర్మాణ పనులను నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగు ప్రోజెక్టు డైరెక్టరు వై. శ్రీనివాస్, గ్రామీణ నీటి సరఫరా, జిల్లా ఇంజనీరింగు అధికారి ఎ.ఎస్.ఎ. రామస్వామి, ఇంజనీరింగు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీలు వచ్చిన 48 గంటలలోపు ఓపెన్ చేసి ..

(మొదటి పేజీ తరువాయి)

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, ఆర్డీవో శ్రీలేఖ, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో నలుమూలల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను తెలుసుకుంటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో స్వయంగా / ఫోన్ ద్వారా గాని మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కు అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి జిల్లాకు సంబంధించి వచ్చిన అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

### అధికారులతో సమీక్ష సమావేశం...

ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 9703 అర్జీలు స్వీకరించడం జరిగిందని, అందులో 7723 అర్జీలు (79%) పరిష్కరించడం జరిగిందన్నారు. మిగిలిన అర్జీలు పది రోజుల లోపు నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ/మండల స్థాయిలో అర్జీలను ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా సిబ్బంది పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అందువల్ల అర్జీదారులు జిల్లా స్థాయి వరకు రాకుండా ఉంటారన్నారు. జిల్లా అధికారులు సంబంధిత శాఖల నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, కావున ప్రతి అర్జీ స్వయంగా ఆడిట్ చేసి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల లక్ష్య సాధనలో 100 రోజులు యాక్షన్ ప్లాన్ మరియు 5 సంవత్సరాల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 211 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 78 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 15, జీవీఎంసీ సంబంధించి 60 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 58 వినతులు వచ్చాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు

## టీబీ నిర్మూలనకు 100 రోజుల ప్రచార కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, సిహెచ్ఓలు, ఎంఎల్హెచ్ఓలు, ఏఎన్ఎంలు, పిహెచ్సి డాక్టర్లతోపాటు, మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా సమాఖ్య సభ్యులు పాల్గొంటారని తెలిపారు. వీరికి మందుగా ఉదయం 9.30 నుంచి 11.30 వరకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తారని, అనంతరం ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు చేయాల్సిన కర్తవ్యాలను నిర్ధేశించారు. డిఆర్డిఏ, మెప్మా కీలక పాత్ర వహించి, మహిళలకు టిబిపై అవగాహన కల్పించాలని చెప్పారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం, ప్రతీవారం ర్యాలీల ద్వారా అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని డిఈఓ, ఆర్ఐఓలకు సూచించారు. కళాశాలల సమీపంలో సిగరెట్ల విక్రయాలు జరగకుండా పాన్షాపులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనధికారికంగా టిబి మందుల విక్రయాలపై దృష్టి పెట్టాలన్నారు. పరిశ్రమల్లో కార్మికులకు, ఐసిడిఎస్ ద్వారా గర్భిణులు, బాలింతలకు, జిల్లా వ్యాప్తంగా ఉన్న సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఎంఎల్సి ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ, పిహెచ్సి పరిధిలో మండల స్థాయి అధికారులకు అవగాహన కల్పించి, వారి ద్వారా గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. ప్రయివేటు ఆసుపత్రులను కూడా పిహెచ్సిలకు మ్యాపింగ్ చేసి, వారి సహకారాన్ని తీసుకోవాలని చెప్పారు. ఎంఎల్సి డాక్టర్ సురేష్బాబు మాట్లాడుతూ, వ్యాధి సోకిన తరువాత నిర్మూలించడం కంటే, సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడంపై అవగాహన కల్పించాలని సూచించారు. టిబి నిర్మూలనా కార్యక్రమం జాయింట్ డైరెక్టర్ టి.రమేష్ మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో, జిల్లాలో టిబి వ్యాధి పరిస్థితిని వివరించారు. క్షయ వ్యాధి కారణంగా దేశంలో ప్రతీ మూడు నిమిషాలకు ఒకరు మరణిస్తున్నారని, అందువల్ల ఈ వ్యాధి నిర్మూలనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. జిల్లాలో టిబి పట్ల అవగాహన తక్కువగా ఉందని, మరణాల రేటు కూడా ఎక్కువగా ఉందని, దీనివల్ల ప్రచార కార్యక్రమానికి జిల్లాను ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. షుగర్ వ్యాధి గ్రస్తులకు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు టిబి వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ఎక్స్రే ద్వారా టిబి నిర్ధారణ సులువుగా, ఖచ్చితంగా జరుగుతుందని, అనుమానితులకు విస్తృత స్థాయిలో ఎక్స్రేలను తీసేందుకు ప్రత్యేక వాహనాలను సమకూర్చనున్నామని చెప్పారు. కార్యక్రమంలో డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ కె.రాణి, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్లు డాక్టర్ మహేష్, డాక్టర్ ప్రియదర్శిని, పలువురు వైద్యాధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రీడల్లో మెరవాలి.. పతకాలు సాధించాలి

పార్వతీపురం రూరల్, డిసెంబర్ 2, మేజర్న్యూస్

జన జాతీయ గౌరవ దివాస్ -2024 కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అభినందనలు తెలిపారు. సోమవారం గిరి ప్రతిభ కార్యక్రమం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి క్రీడాకారులను అభినందించి, విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి - జావలిన్ త్రో లో గోల్డ్ మెడల్ సంపాదించిన శ్రీధరపు.చందు, వాలీబాల్ లో రెండో స్థానంలో నిలిచిన టి.జస్విన్ గ్రూప్ కు, వ్యాస రచన పోటీలో ఆర్.గౌరీ శంకర్ కు, పెయింటింగ్ లో జి.దిలీప్, పి.లావణ్య లకు అవార్డులు ధ్రువీకరణ పత్రాలు సోమవారం అందజేశారు. రాష్ట్ర స్థాయి పోటీలు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి విజేతలుగా నిలిచి మన జిల్లా పేరుని నిలిపారని ఆమె అన్నారు. విద్యలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుపాం , పాలకొండ, పార్వతీపురం,శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. తిరుపతి నాయుడు, ఐటీడీఏ ఏపీఓ ఏ.మురళీధర్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## వర్మీ కంపోస్టు విక్రయాన్ని ప్రోత్సహించాలి

శ్రీకాకుళం,డిశంబరు,2, మేజర్ న్యూస్:

వర్మీ కంపోస్టు విక్రయాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం బయట ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్టు స్టాల్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్మీ కంపోస్టు పంచాయతీల నుండి స్వయం సహాయక సంఘాలకు సరఫరా చేస్తే వారు విక్రయిస్తారని చెప్పారు. దూసి పంచాయతీ నుండి వర్మీ కంపోస్టు స్టాల్ ను ఏర్పాటు చేశారు. పంచాయతీలకు క్యూ ఆర్ కోడ్ ఉండాలని, దాని ద్వారా వర్మీ కంపోస్టు పేమెంట్ తీసుకోవాలని డిపిఓ ను ఆదేశించారు. వర్మీ కంపోస్టు అందరూ కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలన్నారు. మున్సిపాలిటీల నుండి వర్మీ కంపోస్టు స్టాల్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆర్గానిక్ పంటలు పండించే రైతుల ఫోన్ నంబర్లు తీసుకొని వారికి ఫోన్ చేసి వర్మీ కంపోస్టు విక్రయంపై రైతులకు తెలియజేయాలని ఆదేశించారు. ఆర్గానిక్ పంటలు పండించే రైతుల ఫోన్ నంబర్లు మార్కెటింగ్ శాఖ ఎడి వద్ద ఉంటాయని చెప్పారు. వర్మీ కంపోస్టు రైతులకు ఉపయోగకరంగా ఉండాలన్నారు. ఉద్యానవన శాఖ, ఉపాధి హామీ నుండి వర్మీ కంపోస్టు ఉపయోగాల పై రైతులకు తెలియజేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ కె. భారతి సౌజన్య, దూసి పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## దూసుకొస్తున్న..

(మొదటి పేజీ తరువాయి)

తాటిచెట్ల పాలెం నుంచి చినవాల్తేరు వరకు (6.75కి. మీల మేర) మూడో కారిడార్ నిర్మాణం చేపట్టనుంది. తొలి దశలో మొత్తంగా రూ.11,498 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. విశాఖలోని మెట్రో రైల్ ప్రాజెక్టు రెండో దశలో కొమ్మాది నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు 30.67కి.మీల మేర నాలుగొ కారిడార్గా నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మెట్రో ప్రాజెక్ట్ ను కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. విజయవాడ తో పాటు విశాఖలో చేపట్టనున్న మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి తొలి దశ డిపిఆర్ ను ఆమోదిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ కార్యదర్శి కన్నబాబు ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి)

నాటికి పూర్తిచేయాలన్నారు. సత్వరమే పోస్టుమార్టం గదిని పూర్తి చేయాలని కాంట్రాక్టరును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ జగదీష్, వైద్య విధాన పరిషత్ డిఇ నరేంద్రనాథ్, కాంట్రాక్టరు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు మక్కువ శ్రీధర్, పి.వి.వి గోపాలరాజు, వి.ప్రదీప్కుమార్, రుంకాన అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి వ్యాపారుల ఆస్తులను జప్తు చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

చర్యల్లో భాగంగా గంజాయి అక్రమ రవాణకు పాల్ప డుతూ, పట్టుబడిన నిందితుల ఆస్తులను జప్తు చేయా లని నిర్ణయించింది. ప్రభుత్వ ఆదేశాలతో పోలీసు అధికారులు గంజాయి నిందితుల ఆస్తులను గుర్తించే పని చేపట్టారు. ఇందులో భాగంగా రేంజ్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన ఎస్పీలు, డీఎస్పీలు, సిఐలతో డీఐజీ గోపినాథ్ జట్టి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంత వరకు నమోదైన గంజాయి కేసుల్లో అరెస్టు కాబడిన నిందితులు, వారు గంజాయి వ్యాపారంతో కూడబెట్టిన ఆస్తులను గుర్తించాలన్నారు. నిందితుల పేరున గుర్తించిన ఆస్తులను జప్తు చేసేందుకు చేపట్టిట్టాల్సిన విధి, విధానాలు, నిబంధనలను అధికారులకు వివరించారు. ఆస్తుల జప్తుకు చట్ట పరమైన ఎటువంటి చిక్కులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రేంజ్ పరిధిలో ఇంత వరకు నమోదైన కేసుల్లో ఆస్తుల గుర్తింపులో సాధించిన పురోగతిని అధికారులను డీఐజీ అడిగి తెలుసుకొని, అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఈ జూమ్ మీటింగులో విజయనగరం ఎస్పీ వకుల్ జిందల్, మన్యం జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి, శ్రీకాకుళం ఎస్పీ మహేశ్వర రెడ్డి, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ భర్ధర్, అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## తీరప్రాంతాల్లో పరిరక్షణకై..

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రులు ఉన్నత అధికారులు పాల్గొంటారన్నారు. ఐఎన్ఎస్ విక్రాంత్ రాక కోసం విశాఖ తీరంలో కొన్ని పనులు చేయి పట్టివలసి ఉందని అది భారీ యుద్ధం కావడంతో పెద్ద స్థలం కూడా అవసరమని ఈ విషయంపై పోర్టు అధికారులతో చర్చలు కూడా జరుపుతున్నట్లు తెలియజేశారు. తూర్పు నౌకాదళంలో దాదాపుగా 200 మందికి పైగా అగ్ని వీరు పథకం ద్వారా నియమితులయ్యారని వారంతా తమ విధులు బాధ్యతగా నిర్వహిస్తున్నారని వీరి కోసం యుద్ధనౌకల్లో కూడా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తూర్పు నౌకాదళంతో పాటు ఇతర తీర ప్రాంత రక్షణ కోసం రాష్ట్ర నిఘా సంస్థలతో కలిసి పనిచేస్తున్నామన్నారు.

### తుఫాన్తో అప్రమత్తం..

తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ముఖ్యమంత్రిలు వీరభద్రత అధికారులతో నేవీ సమన్వయం చేసుకుంటూ అవసరమైన నౌకలు యుద్ధ విమానాలు కేటాయించామని చెప్పారు.

### ప్రక్కదేశాలతో స్నేహ పూర్వక సమీక్ష...

పక్క దేశాలతో సమన్వయం చేసుకుంటూ తీర భద్రత పరంగా ఆయా దేశాలతో స్నేహపూర్వకంగా సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ ఏడాది మలబార్ 24 తో పాటు మరికొన్ని ఎక్సర్సైజ్ నిర్వహించామని చెప్పారు. విశాఖ వేదికగా మిలాన్ 24 కూడా విజయవంతంగా నిర్వహించామన్నారు వీటిలో 50 దేశాలకు పైగా అధికారులు యుద్ధనౌకలు పాల్గొన్నట్లు తెలిపారు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని విశాఖ విమానాశ్రయాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలియజేశారు.

# వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడండి

**కాలుష్యరహిత విశాఖకు సహకరించండి..**
**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి**



విశాఖపట్నం, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ : విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణకు సహకరిస్తూ ప్రతి ఒక్కరు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాను వినియోగించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి ఆ విశాఖ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం, ప్రజలు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాలను ఉపయోగించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా జీవీఎంసీ ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నా రన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

## చోడపల్లిలో ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం ముగింపు



అచ్చుతాపురం డిసెంబర్,2 మేజర్ న్యూస్ : మండలంలో చోడపల్లి గ్రామంలో వెలిసియున్న శ్రీ చోడమాంబిక అమ్మవారి ఆలయం వద్ద కార్తీక మాసం సందర్భంగా 41 రోజు భావానీలకు అయ్యప్ప స్వామి కు అన్నా సమరాధనా కార్యక్రమం చూడా చోడపల్లి పీతల స్వాములు ఏర్పాటు చేశారు.

## కనకదుర్గమ్మ గుడివద్ద దీపారాధన



జామి.డిశంబర్2 మేజర్ న్యూస్: మండల కేంద్రమైన జామి లో వున్న కనకదుర్గమ్మ గుడివద్ద ఆదివారం రాత్రి కార్తీక అమావాస్య సందర్భంగా సహస్ర దీపారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా అర్చకులు భగవాన్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# అమృత హస్తానికి సహకరించండి: సీఐ జి శంకర్రావు



చీపురుపల్లి, డిసెంబర్ 2, మేజర్న్యూస్

పట్టణంలోని మానవీహిత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిరుపేదల కోసం అమలు జరుగుతున్న నిత్య భోజన పథకమైన అమృత హస్తం పథకానికి అందరూ సహకరించాలని సీఐ జి శంకర్రావు కోరారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల వద్ద సహాయకులుగా ఉన్న 32 మందికి అమృత హస్తం పథకం ద్వారా మధ్యాహ్న భోజనాన్ని సోమవారం శంకర్రావు చేతుల మీదుగా అందజేశారు. ఆసుపత్రిలో రోగులు వద్ద ఉన్న సహాయకులకు భోజనాలు అందిస్తున్న శాశ్వత అమృత హస్తం పథకము దిగ్విజయంగా ఒక సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు, పిల్ల వైద్యుల నిపుణులు నాయక్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల వద్ద సహాయకులు గా ఉన్నవారికి ఒక పూట భోజనం అందజేయడం ప్రశంసనీయమన్నారు. అమృత హస్తం పథకంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై వారి వంతు సహకారం అందజేయాలన్నారు. ప్రత్యేకించి జన్మదిన వేడుకలు, పెద్దల జ్ఞాపకార్థం, సుఖ సంతోషాలు వంటి కార్యక్రమాల నిర్వహణలో పదిమందికి అన్నదానం చేయాలన్న సంకల్పంతో ఈ పథకానికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శాశ్వత అమృత హస్తం పథక నిర్వాహకులు బీవీ గోవిందరాజులు, వివి నారాయణమూర్తి, మోహనరావు, సూరు రవి, ఎం కృష్ణమూర్తి, హరి ప్రసాదరావు, ప్రసాదరావు, తంగుడు రామకృష్ణారావు తదితరులు వారు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల త్వరితగతిన పరిష్కారం కావాలి : అదనపు ఎస్పి

పార్వతీపురం రూరల్, డిసెంబర్ 2, మేజర్న్యూస్

ఫిర్యాదుల పరిష్కారానికి శాఖ పరంగా అలసత్వం వద్దని త్వరితగతిన బాధితులకు న్యాయం జరగాలని జిల్లా అదనపు ఎస్పి దిలీప్ కిరణ్ అన్నారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల ఫిర్యాదు వేదిక నిర్వహించారు. ఈ వేదికకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. మొత్తం 7 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ కార్యవర్గాలు తెలిపాయి.

# సిపిఎం జిల్లా మహాసభలు పాస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు



పాచిపెంట, డిసెంబర్ 2, మేజర్న్యూస్:

సిపిఎం జిల్లా మహాసభలు పోస్టర్లను పాచిపెంట మండల సిపిఎం నాయకులు మంచాల శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంతో ఈ మహాసభల్లో చర్చించి భవిష్యత్తు ప్రణాళికలను, పోరాటాలని రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి సాధించుకున్న ఉపాధి అటవీ హక్కుల చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వర్యం చేస్తున్నాయని అన్నారు. మూసివేసి ఉన్న పరిశ్రమలు తెరిపించడం లేదని యువతీ యువకులకు ఉపాధి అవకాసం కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, ముఖ్యంగా యువత డ్రగ్స్ కు అలవాటు పడి చెడిపోతున్నారని వారికి నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయడంలో ఎటువంటి ప్రాధాన్యత కల్పించకపోవడం లేదని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్ పోరాటాలకు ప్రజలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహాసభల్లో అటువంటి అంశాలపై చర్చి జరిపి పోరాట కార్యక్రమాల్ని రూపొందించడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 10వ తేదీన ఉదయం 11 గంటలకు కురుపాంలో భారీ ర్యాలీ జరుగుతోందని, అనంతరం బహిరంగ సభ జరుగుతోందని, సభ విజయవంతం చేయడం కోసం ప్రజలందరూ సహకరించాలని, మహాసభలు విజయవంతం కై కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోను గౌర్నాయుడు, కొర్ర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు వైద్య కళాశాల పోస్టులు ఆదివాసులకే కేటాయించాలి

## - రాష్ట్ర ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్




అరకులోయ, డిసెంబర్ 2, మేజర్న్యూస్

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు వైద్య కళాశాల పోస్టులు ఆదివాసులకే కేటాయించాలని రాష్ట్ర ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది.జీవో నెంబర్ 3 ప్రకారం ఆదివాసులతో భర్తీ చేయాల్సిన పోస్టులలో గిరిజ నేతరులతో నియామకాలు చేపట్టడాన్ని రాష్ట్ర ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు.ఇప్పటివరకు వివిధ కేటగిరీల పోస్టుల్లో నియమితులైన గిరిజనేతరులను వెంటనే తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని సంఘ నేతలు హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి కిల్లో.సురేంద్ర మాట్లాడుతూ మెడికల్ కళాశాలలోని 256 వివిధ కేటగిరీల పోస్టుల్లో 100% ఉద్యోగాల నియామకాలు ఆదివాసులతోనే జరగాలన్నారు.గిరిజనేతరులకు కేటాయించిన నాలుగు రకాల పోస్టులను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో అర్హులైన గిరిజన అభ్యర్థులు ఉండగా వారికి దక్కాల్సిన ఉద్యోగాలలో గిరిజనేతరులను నియమించడం సరికాదన్నారు. ఇప్పటివరకు ఉద్యోగ నియామకాల్లో జరిగిన తప్పిదాలను సంబంధిత అధికారులు సరిదిద్దుకోకపోతే ప్రజా ఉద్యమం తప్పదని కిల్లో. సురేంద్ర హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్, మండల నాయకులు జి.బుజ్జిబాబు,జి.చిన్నబాబు, కె.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్స్‌ల కొరతతో ఎమర్జెన్సీ సేవలు అందేది ఎలా?

టెక్కలి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్



శ్రీకాకుళం జిల్లా టెక్కలి జిల్లా ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ కొరత తో పేషెంట్లు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇచ్ఛాపురం నుండి టెక్కలి వరకు వున్న ప్రతి పి.హెచ్.సి, సి.హెచ్.సి, ఏరియా ఆసుపత్రుల నుండి కేసులు అన్ని టెక్కలి జిల్లా హాస్పిటల్ కే రిఫర్ చేయడం ద్వారా వస్తూ వుంటాయి. ఎమర్జెన్సీ వార్డ్ లో వైద్యం అందివ్వడానికి కేవలం ఒక్క స్టాఫ్ నర్స్ మాత్రమే వుంటున్నారు. ప్రతి వార్డ్ లో ఇదే పరిస్థితి. ఒక షిఫ్ట్ లో సుమారు 10 మంది పైగా వుండాల్సిన స్టాఫ్ నర్సులు కేవలం 5 లేక 6 గురు మాత్రమే వుంటున్నారు. ఒక వేళ ఈ 5గురి లో ఎవరైనా సెలవు పెడితే ఆ రోజు పేషెంట్ లకు అందే వైద్యం చాల ఆలస్యం అవుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో రోగుల సహాయకులు హాస్పిటల్ సిబ్బందిపై అసహనం చూపుతుంటారు. ఉన్న ఈ కొద్దిపటి సిబ్బంది కూడా మానసికం గా కృంగిపోతు సేవలందిస్తున్నారు. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవ చూపి కనీసం డిప్యుటేషన్ మీదైనా కొంత మంది స్టాఫ్ నర్స్ లను తెప్పించి జిల్లా హాస్పిటల్ లో రోగులు ఇబ్బంది పడకుండా చేస్తారని టెక్కలి ప్రజానీకం కోరుకుంటున్నారు.

# ప్రజా పిర్యాదులు పెండింగ్ లేకుండా చూడాలి

**- చట్ట ప్రకారం పూర్తి స్థాయిలో పరిష్కరించాలి- ప్రజా పిర్యాదుల చర్యలుపై పోలీసు అధికారులకు ఆదేశాలు- 50 వినతలు స్వీకరణ**

శ్రీకాకుళం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్



ప్రజా పిర్యాదులు పెండింగ్ లేకుండా చూడాలి అని,ప్రజా ఫిర్యాదులు స్వీకరణ మరియు పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రజా పిర్యాదులను చట్ట ప్రకారం పూర్తి స్థాయిలో పరిష్కారానికి చర్యలు చేపట్టి త్వరితగతిన పరిష్కరించాలని, త్వరితగతిన చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, ప్రజల నుంచి 50 పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ గారు స్వయంగా అర్జీ దారులు తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని పోలీసు అధికారులను ఎస్పి గారు ఆదేశించారు. ఈ క్రమంలో నడవలేని వృద్ధులు, వికలాంగుల వద్దకు జిల్లా ఎస్పీ వెళ్లి వారి సమస్యలు తీసుకొని సమస్యలు పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపిస్తాను అని భరోసా కల్పించారు.

# చరిత్ర గలిగిన ఆసుపత్రి - చిత్తశుద్ధితో పనిచేయండి

**- పేదల వైద్యానికి ప్రాధాన్యత నివ్వండి- అన్నివేళలా వైద్యులు అందుబాటులో ఉండాలి- మధ్యాహ్నం కూడా ఓ.పి పనిచేయాలి- ఆరు నెలలో వంద పడకల ఆసుపత్రి సిద్ధం: శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి**





నరసన్నపేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

నరసన్నపేట సామాజిక ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశం శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.ఆసుపత్రి పని తీరును పరిశీలించిన శాసనసభ్యులు మాట్లాడుతూ గతంలో నరసన్నపేట సామాజిక ఆసుపత్రికి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉండేదని నెలకు 400 ప్రసూతి కేసులనిర్వహించే వారిని, ప్రతిరోజు వందలాది మంది రోగులు ఆస్పత్రిను సందర్శించి వైద్యం పొందే వారిని నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి ఒక ప్రత్యేక గుర్తింపునిచ్చిన అప్పటి ప్రభుత్వం 2019 సంవత్సరంలో 19 కోట్లు మంజూరు చేసి వంద పడకల ఆసుపత్రి మంజూరు చేసిందని, అప్పటి కార్మిక శాఖ మంత్రి అచ్చం నాయుడు ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయించి కొంతమేర పనులు నిర్వహించడం జరిగిందని తరువాత ప్రభుత్వం మారడంతో నిర్మాణ పనులు ఆగిపోవడం,మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శాసనసభ్యునిగా ఆసుపత్రిని పరిశీలించి పనులు నిలిచిపోవడానికి కారణాలు తెలుసుకొని ఆసుపత్రి అభివృద్ధిపై దృష్టి సారించడం జరిగిందని, గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోవడం తో యుద్ధప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం తరపున బకాయిలు చెల్లించడం జరిగిందని,త్వరలోనే ఆసుపత్రి పనులు ప్రారంభమవుతాయని రాబోయే ఆరు నెలల కాలంలో వంద పడకల ఆసుపత్రి సిద్ధమవుతుందని, ఆసుపత్రి అభివృద్ధికి తన వంతుసహాయ సహకారాలు సంపూర్ణంగా అందిస్తాననిఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. అత్యంత పవిత్రమైన వృత్తిలో ఉన్న వైద్యులు పేద మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే వైద్యాన్ని చిత్తశుద్ధితో అందించాలని, మధ్యాహ్న సమయాల్లో ఓపి చూడాలని, అత్యవసర సమయాల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించిన పనివేళల్లో రోగులకు అందుబాటులో ఉండాలని, నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చే విధంగా పనిచేయాలని, ఎమ్మెల్యే వైద్యులుకు సూచించారు. అభివృద్ధి కమిటీ సభ్యుల సూచనలు పాటిస్తూమెరుగైన వైద్య సేవలు అందించాలని,కమిటీ సభ్యులు సమావేశాలకే పరిమితం కాకుండా అప్పుడప్పుడు ఆసుపత్రిని పరిశీలించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులుగా ఆసుపత్రి పూర్వ సూపరిండెంట్ డాక్టర్ ఎన్. పద్మావతి ,శిమ్మ లక్ష్మణరావు, మాదిన శాస్త్రి, తెలుగు నాగేశ్వరరావు ప్రభుత్వం చే నియమించబడ్డారు.ఈ సమావేశంలో కూటమి నాయకులు శిమ్మ చంద్రశేఖర రావు, గొద్దు చిట్టిబాబు, సాసుపల్లి కృష్ణబాబు, ఊన్న రాజేశ్వరి, వెంకటేశ్వరరావు, జామి వెంకట్రావు, పీస కృష్ణ, బలగభారతి, ప్రహర్ష, వార్డు సభ్యులు సంతోషి, కూటమి నాయకులు వైద్యులు పాల్గొన్నారు.

# శరీరాన్ని దానం చేసిన కోళ్ల పాపారావు

టెక్కలి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్



నేను మరణించిన తరువాత నా శరీరాన్ని సంప్రదాయం పేరుతో కర్మకాండలు నిర్వహించ కుండా,నేను జీవితకాలం నమ్మిన నాస్తిక, హేతువాద దృక్పథంతో నా శరీరాన్ని వైద్య విద్యార్థులకు ఉపయోగ పడేటట్లు నా శరీరాన్ని శ్రీకాకుళం రిమ్స్ కు 2023 ప్రపంచ అవయవ దానం దినోత్సవం సందర్భంగా తన శరీరాన్ని దానం చేశారు.టెక్కలి మండలంలో కోళ్ల పాపారావు అనారోగ్యంతో మరణించడంతో తన బాడీ ని రిమ్స్ శ్రీకాకుళం ప్రభుత్వ మెడికల్ కాలేజీ కి మెడికల్ స్టూడెంట్స్ పరిశోధనకు మరియు ప్రాక్టీకల్స్ లో అవగాహన పెంచుకొనుటకు దానం చేయడానికి తన అంగీకారాన్ని వ్రాత పూర్వంగా ఇచ్చారు.కోళ్ల.పాపారావు ప్రగతిశీల కార్మిక సంఘం సభ్యులుగా,పీపుల్స్ వార్ పార్టీ లో పనిచేశారు. ఆరోగ్యం బాగాలేక జనజీవన స్రవంతిలో కలసి ప్రజల సమస్యల పరిష్కారం కొరకు కాకరాపల్లి,సోంపేట థర్మల్ పోరాటంలో పాల్గొన్నారు. నౌపడ రైల్వే ఉద్యమంలో పాల్గొన్నారు. ఉప్పు కార్మికుల సమస్యల కోసం ఒక ఉద్యమం చేయాలని , ఉప్పు రైతులు,కార్మికుల పక్షంగా నిలబడాలని బలంగా వాదించేవారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడ దాకా ఉండలేకపోయాను అని ఎప్పుడు బాధపడే కోళ్ల.పాపారావు మృతి ప్రజలకు ,కార్మికులకు తీవ్రమైన లోటు. అతనికి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈయన త్యాగాన్ని ప్రజలు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల కార్మిక సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి పుచ్చ దుర్యోధన, ధర్మారావు, కారి పురుషోత్తం, బేలమర ప్రభాకరావు డీటీఫ్ కోత ధర్మారావు, ధనలక్ష్మి, ఉద్ధానం కళాకారులు, గంగయ్య,ఒడిశా కార్మిక సంఘం నాయకులు లోకనాధం, పీత వేంకట రమణ మూర్తి, మామిడి రాము తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.



# ఏసీ టెక్నీషియన్ కోర్సుకు ఉచిత శిక్షణ

ఆమదాలవలస రూరల్, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్


Andhra Pradesh State Skill Development Corporation (APSSDC)
SKILL HUB EMPOWERING THE UNEMPLOYED YOUTH
FREE TRAINING PROGRAM
AT
GOVERNMENT POLYTECHNIC
AMADALAVALASA

| Sl No | Course Name | Eligibility | Age Limit | Gender | Duration |
|---|---|---|---|---|---|
| 1 | FIELD TECHNICIAN- AIR CONDITIONER | 10th and above | 18 to 30 | Male | 6 Months |

Venue : GOVERNMENT POLYTECHNIC AMADALAVALASA

Opportunities : After Completion of Course will Provided Govt. authorized Certificate & will provided job opportunities

BSS.VENKATESH (Skill hub Coordinator) Contact No : 7569077449

ఆమదాలవలస ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉచిత ఉపాధి కోర్సులు నేర్పబడునని నైపుణ్య అభివృద్ధి అధికారి సాయికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీల్డ్ టెక్నీషియన్ అండ్ ఎయిర్ కండిషనర్ (ఏసీ టెక్నీషియన్) కోర్సు కు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.టెన్త్ క్లాస్, డిగ్రీ, బీటెక్ అర్హులు అని, 18 నుంచి 30 ఏళ్ళ వయస్సు కలిగిన యువకులుదరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సు కు 6 నెలల పాటు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు 7569077449 సంప్రదించాలని సూచించారు.

# 300 మందికి అన్న, వస్త్ర దానం



ఆమదాలవలస రూరల్, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలోని 20 వ వార్డు పరిధిలోని వెంగళరావు కాలనీ లో బుడుమూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 300 మందికి అన్న వస్త్ర దానం చేసారు. సోమవారం పోలాల అమావాస్య సందర్భంగా వృద్ధులు వికలాంగులు పేద ప్రజలకు సుమారు 60 వేల రూపాయలతో దుప్పట్లు మరియు రగ్గులను ఉచితంగా పంపిణీ చేసి అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని అన్న వస్త్ర ప్రసాదాన్ని స్వీకరించి బుడుమూరు శ్రీనివాసరావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాతిన గిరిబాబు, బొడ్డేపల్లి రవికుమార్, బొడ్డేపల్లి సూర్యారావు, ఉపాధ్యాయులు నూక అప్పలనాయుడు, గొండు శ్రీనివాస్, కోటిపాత్రుని కైలాష్, పప్పల వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలి నరసన్నపేట సిఐ



పోలాకి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని సిఐ శ్రీనివాసరావు సూచించారు. పిరియగ్రహారం గ్రామంలో గల హైస్కూల్ లో సంకల్ప దీక్షలో భాగంగా విద్యార్థుతో సోమవారం నాడు నరసన్నపేట సిఐ శ్రీనివాసరావు మరియు పోలాకి ఎస్ఐ జి.రంజిత్‌లు హైస్కూల్ లో సంకల్పం మీటింగ్ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో చెడ్డ అలవాట్లకు లోనైతే వారు జీవితం నాశనం అయిపోతుందన్నారు. అందువలన పిల్లలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి నడవడిక అలవరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పీ ఎచ్ సి వైద్యునికి ఉత్తమ ఉద్యోగి అవార్డు



లక్కవరపుకోట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

ఎల్ కోట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పని చేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ కి వుత్తమ ఉద్యోగి అవార్డు లభించింది ఈ అవార్డు ని ఆదివారం ఎయిడ్స్ డే సుందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ చేతుల మీదగా అందుకున్నట్లు అనిల్ కుమార్ తెలిపారు గ్రామీణ ప్రాంతము నుంచి పీ ఎచ్ సి కి తరలి వచ్చే రోగులకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఈ అవార్డు లభించినట్టు డాక్టర్ తెలిపారు ఈ అవార్డు రావడం పట్ల సంతోషము గా ఉందని మరింత సేవా భావంతో ప్రజలకు వైద్య సేవలు అందజేస్థాను అని తెలిపారు ఈ సందర్భంగా హాస్పిటల్ సిబ్బంది మండల నాయకులు అధికారులు అనిల్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# వనసమారాధన మొక్కలు నాటే కార్యక్రమం



నరసన్నపేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

నరసన్నపేట మండలం రెడ్డికి గ్రామంలోని హలలేశ్వరస్వామి ఆలయ సన్నిధిలో వన సమారాధన కార్యక్రమంలో భాగంగా టెక్కలి అటవీశాఖ అధికారులు అందజేసిన మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి జి జగదీశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యత, మానవ మనుగడకు ప్రాణాధారమైన మొక్కలను సంరక్షించ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, భావితరాలకు ప్రాణవాయువు కొరతను అధిగమించేందుకు విస్తారంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రెడ్డికి పేట గ్రామ పెద్దలు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఐతమ్‌లో 'గోకార్టింగ్' ఛాంపియన్ షిప్ గోడపత్రిక ఆవిష్కరణ



టెక్కలి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో 2025 మార్చి 4,5,6,7 తేదీల్లో జరగబోబు జాతీయ స్థాయి గోకార్టింగ్ ఛాంపియన్ షిప్ సెషన్-2 పోటీల గోడపత్రికను కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వర రావు సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా గోకార్టింగ్ ఛాంపియన్ షిప్ గూర్చి వివరిస్తూ కంబుషన్, ఎలక్ట్రిక్ విభాగాల్లో నిర్వహించబోతున్న ఈ పోటీలకు విద్యార్థుల నుండి ఎటువంటి ప్రవేశ రుసుము వసూలు చేయుట లేదన్నారు. రూ. 4 లక్షల విలువైన బహుమతులను అత్యంత ప్రతిభ కనపరచిన విద్యార్థులకు అందజేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఇంజినీరింగ్ విద్యార్థులు వినియోగించుకొని తమ ప్రతిభను వెలికి తీయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఛాంపియన్ షిప్ కో-ఆర్డినేటర్ ఐతమ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, కో-కన్వీనర్లుగా డీన్ ఆరెస్టా డాక్టర్ డి. శ్రీరాములు, హెచ్డిలు డాక్టర్ వి. అశోక్ కుమార్, డాక్టర్ వై.రమేష్లతో పాటు ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.రఘువీర్లు వ్యవహరిస్తున్నట్టు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు వివరించారు. ఈ గోడపత్రిక ఆవిష్కరణలో పలువురు హెచ్ఓడి లు, విద్యార్ధి కో-ఆర్డినేటర్లు, పాల్గొన్నారు.

# అఖిలభారత ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆప్టా గణపతి రావు ఎన్నిక

**- ఆప్తా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రావు వెల్లడి**

బొబ్బిలి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్




ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ జి ఎస్ గణపతి రావు సోమవారం కేరళ రాష్ట్రం కొచ్చి నగరం లో జరిగిన అఖిలభారత ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య(ఏఐపిటిఎఫ్) జాతీయ ఎన్నికల్లో జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నిక అయ్యారని ఎ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రకాష్ రావు తెలిపారు . జాతీయస్థాయిలో 25 రాష్ట్రాల్లో 23 లక్షల మంది ప్రాథమిక ఉపాధ్యాయులు సభ్యులుగా గల ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం ఏఐపిటిఎఫ్ అని ప్రకాష్ రావు తెలియజేశారు. కర్ణాటక కి చెందిన బసవరాజు గురికర్ జాతీయ అధ్యక్షులుగాను ఒరిస్సాకు చెందిన కమలకాంత్ త్రిపాఠి జాతీయ సెక్రెటరీ జనరల్ గాను ఉత్తర ప్రదేశ్ కి చెందిన మనోజ్ కుమార్ జాతీయ ఆర్థిక కార్యదర్శిగా ఎన్నికయ్యారని, ఆంధ్రప్రదేశ్ నుండి ఎ జి ఎస్ గణపతి రావు ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికయ్యారని పత్రికలకు తెలియజేశారు. జాతీయస్థాయిలో సిపిఎస్ ను పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే తమ లక్ష్యమని జాతీయ కార్యవర్గం తెలియచేసింది. నూతన విద్యా విధానం ప్రభుత్వ పాఠశాలను బలహీనపరిచి కార్పొరేట్ పాఠశాలను బలోపేతం చేసే విధంగా ఉందని వారు అన్నారు. ప్రాథమిక ఉపాధ్యాయులకు శాసన మండలి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించే దిశలో ప్రయత్నాలు జరుగుతున్నాయి అని తెలియజేశారు.

# తహశీల్దార్ కార్యాలయం గ్రీవెన్స్‌లో 4 దరఖాస్తులు

తెర్లాం, డిసెంబరు 2, మేజర్‌న్యూస్





ప్రతీ సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో నాలుగు దర కాస్తులు వచ్చినట్టు తహశీల్దార్ జె హేమంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్ లో ఎం.పి.డి.వో రేగి రాంబాబు తో పాటు పలు శా ఖలకుచెందిన అధికార అన దికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వివిధ సమస్య ల పైన గ్రీవెన్స్ రాగ రెండు సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు. తుఫాన్ కారణంగా కొంత మంది రాలేక పోయారనీ తెలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని పలువురు ఆశిస్తున్నారు. కార్య క్రమంలో వారితో పాటు విద్య వైద్య స్త్రీ శిశు సంక్షేమం వెలుగు ఉపాధి తదితర శాఖలకు చెందిన అధికార లు అన దికారులు పాల్గొన్నారు.

# రోగులకు ఇబ్బంది లేకుండా వైద్య సేవలు అందించండి ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట, డిసెంబరు 2, మేజర్‌న్యూస్



ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి అని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు సోమవారం పీ ఎచ్ సి లో నిర్వహించిన హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం లో ఎమ్మెల్యే ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా హాస్పిటల్ లో గల మౌలిక వసతుల పై ఆమె అరా తీశారు 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను విడుదల అయిన 85000 రూపాయల నిధులను ఏ ఏ పనులకి ఖర్చు చేయాలో తీర్మానం చేసారు కూటమి ప్ర భూత్వము ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీత వేస్తుంది అని మందుల కొరత సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటుంది అని రోగులకు మెరుగైన వైద్యము అందించేందుకు అధునాతన పరికరాలను అందిస్తుంది అని ప్రతి ఒక్కరు భాధ్యతగా పని చేయాలనీ సూచించారు ఈ కార్యక్రమములో డాక్టర్ అనిల్ కుమార్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ లు సిబ్బంది పాల్గొన్నారు.

# పాము కాటు ఇంజెక్షన్స్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచండి

లక్కవరపుకోట, డిసెంబరు 2, మేజర్‌న్యూస్



లక్కవరపుకోట మండలం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాము కాటు ఇంజక్షన్ ను అందుబాటులో ఉంచాలని ఎంపీ పీ గేదెల శ్రీనివాస రావు పీ ఎచ్ సి వైద్యులకు సూచించారు సోమవారం ఎల్ కోట పీ ఎచ్ సి అభివృద్ధి కమిటి సమావేశం ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది సమావేశంలో విజయనగరం జిల్లా బెస్ట్ మెడికల్ ఆఫీసర్‌గా అవార్డు తీసుకున్నందుకుగాను అభినందనలు తెలియజేశారు. అనంతరం వార్షిక బడ్జెట్ పై చర్చించారు. ఆరోగ్య కేంద్రంలో పేషంట్ల రిజిస్టర్ మరియు డాక్టర్స్ అండ్ నర్స రిజిస్టర్స్ పరిశీలించి అన్ని మందులు సక్రమంగా ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో వున్నవి లేనిదీ అడిగి తెలుసుకున్నారు, ప్రస్తుతం వరి కోతల సమయం కావున్న పొలాల్లో తిరిగే రైతులు కూలీలు పాముకాట్లకి గురవుతున్నారని పాము కాటుకు గురి అయ్యేవారిని రక్షించే ఇంజెక్షన్ను పిహెచ్ సి లో అందుబాటులో ఉంచాలని డాక్టర్‌కి సూచించారు.

# ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం

నరసన్నపేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్




నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో కంప్యూటర్ అక్షరా స్యతా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సి పల్ డాక్టర్ పి. లత మాట్లాడుతూ 2001 సంవత్సరం నుండి భారత దేశంలో కంప్యూటర్ టెక్నాలజీ వినియోగం పెంపొందించేందుకు, స్త్రీలకు పిల్లలకు విద్యార్థులకు కంప్యూటర్ వినియోగంపై చైతన్యపరచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ శాంతిహెమ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి సంస్కృతి నాగరికత వికాసానికి కంప్యూటర్ వినియోగం పెరగాలని అన్నారు. తెలుగు ఉపన్యాశులు డాక్టర్ జి రవికుమార్ మాట్లాడుతూ విద్యారంగం సమాచార రంగం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం కంప్యూటర్ వినియోగం పెరగడమే అని తెలియజేశారు. కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ పి త్రినాధరావు మాట్లాడుతూ కంప్యూటర్ విజ్ఞానముతో నేడు కృత్రిమ మేధస్సు రూపొందించబడిందని ప్రస్తుతం మానవులు స్వయం ఆలోచనలతో సమయస్ఫూర్తితో చేసే అన్ని పనులను భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు ద్వారా కంప్యూటర్ విజ్ఞానంతో యంత్రాలు పని చేస్తాయని అన్నారు. కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నచ్చిన చోట వండుకోండి పిల్లలకు బుక్కడు బువ్వ పడేయండి.!

- భోజన నిర్వాహకులకు అధికారులు అభయ హస్తం.!- పర్యవేక్షణా లేదు చర్యలూ లేవు.!- నిర్వాహకులను ప్రోత్సహిస్తున్న విద్యాశాఖాధికారులు.!




మెరకముడిదాం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

మండలము లో వంట చేసే మధ్యాహ్న భోజన నిర్వాహకులుకు ఇంటి వద్ద వండు కొని, వారు తినగా ఉంటే బుక్కడు బువ్వ పిల్లలకు పడేయండి అన్నట్లు కొంత మంది స్థానిక ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇదేమి పని అని అడిగితే వంట షెడ్డు లేకపోతే ఇంటి దగ్గర కాక పోతే మరెక్కడ వండు తారని మరి కొంత మంది సెలవిస్తున్నారు. నిర్వాహకులకు వత్తాసు పలుకుతున్నారు. బోజన నిర్వాహుకుల్లో కొంత మంది మెనూ ఎలా తయారు చేసి పిల్లలకు పెట్టాలో తెలియని పరిస్థితి ల్లో ఉన్నారు. ఈ కారణము గానే, ఏకంగా ఇంటివద్దనే ఏదో ఒకటి తయారు చేసి పెట్టేయండి అనే ధోరణిలో అధికారులు వారిని ప్రోత్స హిస్తున్నట్లు సమాచారం. ఆలా చేయకూడదని ఎవరైనా ప్రశ్నిస్తే వంట షెడ్డు నీవు కట్టిస్థావా! అంటూ ఎదురు ప్రశ్నలు వేసిన సంఘటనలూ ఉన్నాయి. ఇంటి వద్ద వంట చేసి పిల్లలకు పెట్టడం పై అధికారులను వివరణ అడిగేందుకు విలేకరి ప్రయంతించ గా అదంతే అంటూ సమాధానం ధాట వేసారు. మరో పక్క పాఠశాలలో యూనిఫామ్ (తలకు టోపి, వేస్ట్ కోట్) ధరించి విద్యార్దులకు భోజన సౌకర్యం కల్పించాలని నియమాన్ని నిర్వాహకులు విస్మరిస్తున్నారు. తూచ తప్పకుండా నిభందనలు అమలు చేయించాల్సిన మండల విద్యాశాఖాధికారులు మీన మేశాలు లెక్కిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వారికి ఘాటు సమాధానం ఇస్తున్నారు. కిందట ప్రభుత్వం ఇచ్చింది కనుక బోజన నిర్వాహుకులు వేసుకునే వారు. యూనిఫామ్‌లు కావాలంటే ప్రభుత్వాన్ని అడగండంటూ వివరణ అడిగిన విలేకరి కి సమాధానం యిచ్చారు. పర్యవేక్షణకు వచ్చామా! వెళ్ళామా! అన్నది తప్ప ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మధ్యాహ్న భోజన నిర్వాహకులు పని చేస్తున్నారా! లేదా! అన్న విషయం పై విచారణా లేదు. చర్యలూ ఏనాడూ లేవు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు బోజనం వండే ముందు కొన్ని సలహాలు, సూచనలు చేసింది. ఈ సూచనలు సలహాలను తప్పక పాటించాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అయితే అదికారులు మాత్రం ఇవేవీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దర్జాగా ఇంటి దగ్గరే వండి తెమ్మని ప్రోత్సహిస్తున్నట్లు గుస గుస లు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు. కొన్ని పాఠశాలలు లో వంట చేయవలసిన నిర్వాహకులు వారి ఇంటి వద్ద వంట చేసి పట్టెడన్నం ఆ టైమ్ కు పిల్లలకు తెచ్చి పడేస్తున్నట్లు విమర్శలూ వస్తున్నాయి. మొత్తానికి విద్యార్ధుల మెనూ లో అయితేనేమి, వంట నిర్వాహకులు విధుల నిర్వహణలో అయితే నేమి ప్రభుత్వ నిభందనలు అమలు చేయడంలో అధికారులు విఫలమయ్యారనే చెప్పాలి.

# 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరికి వినతిపత్రం సమర్పణ

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్



తమ సమస్యలను పరిష్కరించాలని కురుపాం ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరిని సోమవారం 104 సిబ్బంది కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 104 సర్వీసులు ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించాలని, 104 సర్వీసులో పనిచేస్తున్న డిఎస్సీఆర్వోఆర్ (డిస్ట్రిక్ సెలెక్షన్ కమిటీ రూల్ ఆఫ్ రిజర్వేషన్) ద్వారా నియమించి సుదీర్ఘంగా సేవలందిస్తున్న 326 మంది సీనియర్ డ్రైవర్లను, ఇతర వైద్య శాఖలలో కాంట్రాక్టు పద్ధతిలో నియమించాలని, అదే విధంగా 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలని కోరారు. 2020సం.లో విధుల్లో చేరిన డ్రైవర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగులకు భద్రత కల్పించి, జీవో నెంబర్ 7 ప్రకారం వేతనాలు చెల్లించాలని, అరబిందో యాజమాన్యం నిర్లక్షంగా వ్యవహరించి తమకు ఇవ్వకుండా ఉన్న ఇంక్రిమెంట్లు, ఏరియర్ల రూపంలో ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐలు అరబిందో యాజమాన్యం వాటా యాజమాన్యమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తమ ఉద్యోగుల నుండి ఇప్పటివరకు వసూలు చేసిన యాజమాన్యం వాటా ఇప్పించాలని, జీవో నెంబర్ 44, 59 ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ గతంలో పాత యాజమాన్యమే కట్టిందని అన్నారు. 104 ఉద్యోగులుకు ప్రతి నెల సక్రమంగా జీతాలు చెల్లించాలని, వాహనల ఫిట్, ఇన్సూరెన్స్ వెంటనే చేయించాలని అన్నారు. ఈ మేరకు తమ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం జరిగే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు సూర్యనారాయణ, మురళీ, తేజ, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో నేడే నాన్ టీచింగ్ పోస్టులకు ఇంటర్వ్యూలు




కొత్తూరు, డిశంబర్ 2, మేజర్‌న్యూస్

స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో విద్యా శాఖలో భార్తీ చేసే నాన్ టీచింగ్ పోస్టులకు ఇంటర్వ్యూ లు నిర్వ హిస్తున్నట్లు మండల విద్యాశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. కేజీబివి వసప పాఠశాలలో(టైప్3) (కె జి బి వి టైప్ 4) జి హెచ్ యస్ కొత్తూరులో నాన్ టీచింగ్ స్టాఫ్ (స్కావెంజర్ 1,హెడ్ కుక్ 1,అసిస్టెంట్ కుక్ 1,చౌకీదార్ 1,)పోస్టులు నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు తగు సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని తెలిపారు. ఈ ఇంటర్వ్యూ కు తహసీల్దార్, యంపిడిఓ, యం ఇ ఓ లు హాజరౌతారని పేర్కొన్నారు.

# సమాజంలో సత్యసాయి సేవా సమితి సేవలు వెలకట్టలేనివి




ఆమదాలవలస, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

సమాజంలో సత్యసాయి సేవా సమితి చేస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే కూన రవి కుమార్ అన్నారు. ఆమదాల వలస పట్టణం సమీపంలో గల తాళ్లవలస గ్రామంలో ఉన్న కస్తూరిబా బాలికల విద్యాలయంలో అక్కులపేట సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా సమితి కస్తూరిబా పాఠశాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సేవాసమితి కృషి చేయడంపై ప్రశంసించారు. ప్రభుత్వాసుపత్రిల్లో ప్రతినెలా వైద్య పరీక్షల నిమిత్తం వచ్చే గర్భిణీలకు పౌష్టికాహారం అందించడం మానవత దృక్పథానికి నిదర్శనం అన్నారు. సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు చదువుతో పాటు సృజనాత్మకత ఉండాలని తెలిపారు. విద్యార్థులకు మానవీయ విలువలు పెంపొందించే దిశగా సేవా సమితి ఆ దిశగా అడుగులు వేయాలని అన్నారు. విద్యార్థులు ఆర్థిక ప్రయాణించేందుకు సత్య సాయి సేవా సంస్థలు బాధ్యత తీసుకుని ముందుకు రావడం అభినందినీయమన్నారు. సత్య సాయి సేవా సంస్థ వారు సమాజ హిత కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. విద్యార్థులు పట్టుదలతో శ్రమించి ముందుకు సాగాలనిసూచించారు. శత శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా చదువుకొని మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సంస్థల జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు, ప్రిన్సిపాల్ శిరీష, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, దాత కాసం శ్రీను మాస్టర్, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, టిడిపి జిల్లా కార్యవర్గ కార్యదర్శి సనపల డిల్లేశ్వరరావు, పార్టీ నాయకులు సంపద రావు మురళి, తమ్మినేని అమర్నాథ్, తమ్మినేని నాని, ఎడ్ల బాల, కోరుకొండ రమణమూర్తి,సత్యసాయి జోనల్ కన్వీనర్ ఎం.జనార్ధనరావు, గురు ప్రసాద్, గ్రామ సేవా ఇంచార్జి రవేంద్ర బాబు, బూర్జ ఎం. పి. పి. కె. దీప,, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలి



కోటబొమ్మాళి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

ఫెంగల్ తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని మండల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఫెంగల్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు వరిచేలు నేలనంటాయి. రైతు ఆరుగాలం శ్రమించి పంట చేతికొచ్చే సమయానికి ప్రకృతి ఏదో రూపంలో రైతు నడ్డి విరుస్తుంది. దీంతో తాము పండిరచిన పంటను ఒబ్బిడి చేసుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. మండలంలోని గంగరాం, లఖందిడ్డి, యలమంచిలి, హరిశ్చంద్రపురం, చీపుర్లపాడు, ఎత్తురాళ్ళపాడు, నిమ్మాడ తదితర గ్రామాల్లో సుమారు 1500 ఎకరాల పైనే వరి పంట నీటిలో నానుతోంది, వర్షంనీరు ముందుకుపోయే పరిస్థితి లేకపోవడంతో వరిచేలు కుళ్ళిపోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు అందోళన చెందుతున్నారు. పలువురు రైతులు పొలాల్లో తడిచిన వరిచేనును రైతులు గట్టుపై వేసి ఆరబెడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ధాన్యం కొనుగోలులో తేమశాతం నిబంధనలు సడలించాలని, తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

# ఉమామహేశ్వర ఆలయంలో మహా అన్నదానం



రామభద్రపురం, డిశంబర్ 2, మేజర్‌న్యూస్

మండల పరిధిలో కొత్తరేగ గ్రామంలో ఉమామహేశ్వర ఆలయంలో సోమవారం పోలు పాడ్యమి సందర్భంగా ఉదయం 5 గంటల నుండి పార్వతీ పరమేశ్వరులకు పాలాభిషేకం నేయాభిషేకం ఘనంగా నిర్వహించారు ఆలయ పురోహితులు ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు ఈ పూజా కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాలైన పాతరేగ పాడి వనవలస కోటసిర్లం దుప్పలపూడిగ్రామ లు నుండి మహిళలు అధిక సంఖ్యలో వచ్చి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పెండింగ్ అర్జీలు పరిష్కరించాలి

- పిఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి- 70 అర్జీలు స్వీకరణ

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, డిశంబరు 2, మేజర్‌న్యూస్

పిఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. పెండింగులో ఉన్న అర్జీలు పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక అర్జీదారుల నుండి ఆయనతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో అర్జీలు స్వీకరించారు. పిఎం సూర్యఘర్ పథకం కింది జిల్లా అధికారులంతా కార్యాలయాలు, గృహాలు వద్ద ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు ఎపిఈపీడిసియల్ అధికారులను సంప్రదించాలన్నారు. పిఎంజెఎవై ఆరోగ్య కార్డులు పంచగా మిగిలినవి ఉంటే తక్షణమే వెనక్కి పంపాలని స్పష్టం చేశారు. 70 యేళ్ళు పై బడిన వారికి కొత్త పిఎంజెఎవై కార్డులు నమోదు చేయాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. కంచిలి-4, లావేరు-3, నందిగాం-2 మండలాల్లో పిజిఆర్ఎస్ రీ ఓపెన్ 9 అర్జీలు ఉండగా రీ ఓపెన్ లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ లో జిల్లా పరిపాలన కార్యాలయంలో కేటాయించిన స్థలం సరిపోతుందా లేదా చూడాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న పిజిఆర్ఎస్ పై ఆయన డివిజన్ల వారీగా ఆర్డీఓలతో సమీక్షించి మండలాల్లో ఉన్న అర్జీల సమస్యలు పై ఆయన తహసీల్దార్లను అడిగి తెలుసుకొని అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య ఇంజనీరింగ్ విభాగ కార్మికులకు జీతాలు పెంచాలని కలెక్టర్ కు అర్జీ అందజేశారు. టెక్కలి మండలం పెద్దసాన పంచాయతీకి చెందిన డి. అప్పలరాజు వారి నాన్నమ్మ మరణ ధృవీకరణ పత్రం కోసం జూలైలో ధరఖాస్తు చేసినప్పటికీ నేటి వరకు జారీ చేయలేదని అర్జీ పెట్టుకున్నారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ, విభిన్న ప్రతిభా వంతులు, మత్స్య శాఖ, పౌర సరఫరాల శాఖ, తదితర శాఖలకు సంబంధించి సమస్యలు పై 70 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ ఉండగా, ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇక నుంచి అసుపత్రిలో రోగులకు ఉచిత భోజనం



కోటబొమ్మాళి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

ఒక నుంచి స్థానిక ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు ఉచిత భోజన సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ అన్నారు. ఆయన సోమవారం రోగులకు ఉచిత భోజన పథకాన్ని అసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ పొన్నాడ గణేష్‌తో కలిసి ప్రారంభించి రోగులకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నా క్యాంటీనుల ద్వారానే కాకుండా సామాజిక అసుపత్రిల ద్వారా రోగులకు ఉచిత భోజనం అందిస్తుందన్నారు. అలాగే సంబందిత గుత్తేదారు అనపాన శ్రీనివాసరావు రోగులకు రుచికరమైన తయారు చేసి నాణ్యతతో కూడిన భోజనం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దేశం మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్, దేశం నేతలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, దేవాది సింహాద్రమ్మ, మక్క లక్ష్మణరావు, కోరాడ గోవిందరావు, ముత్తురాజు పాల్గొన్నారు.

# శ్రీ ముఖలింగంలో కేశఖండనకు భక్తుల అవస్థలు

-శివ స్వాముల మాలా విసర్జన కారణంగా భక్తుల రద్దీ

జలుమూరు, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

జలుమూరు మండలంలోని శ్రీముఖలింగంలో కొలువై ఉన్న శ్రీముఖ లింగేశ్వర స్వామి ఆలయంలో కేశఖండనకు సంబంధించి సరైన మౌలిక వసతులు లేకపోవడంతో భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం ఉదయం వందల మంది శివ స్వాములు ఆలయానికి తరలివచ్చారు. కేశఖండన కేంద్రంలో ఎటువంటి వసతులు లేకపోవడంతో వర్షంలో ఇబ్బందులు పడే పరిస్థితి ఎదురయింది. దేవాదాయ అధికారులు వెంటనే స్పందించి మౌలిక వసతులు కల్పించాలని శివస్వాములు, భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

# గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు గురుతర భాద్యత వైద్యులు పైనే ఉంది

- మార్చినాటికి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు పూర్తి చేయండి- పనిచేసే కాంట్రాక్టర్లుకు బిల్లులు చెల్లించేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది- పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయ క్రిష్ణ

సీతంపేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్



కోవిడ్ సమయంలో ప్రాణాలు కు తెగించి వైద్యులు, నర్సులు విశేషమైన సేవలు అందుంచారని, అలాగే గిరిజనులు వైద్యం కోసం ఎంతో ఆశతో సీతంపేట ఆసుపత్రి కి వస్తున్నారని అలాంటి వారికి వైద్య సేవలు అందించే గురుతర భాద్యత వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పైనా ఉందని పాలకొండ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కోరారు. సోమవారం సీతంపేట 100పడకల ఆసుపత్రి లో రక్త నిధి కేంద్రాన్ని తొలత ప్రారంభించారు. రక్తనిది వివిరాలును ఆసుపత్రి సూపరెండెంట్ శ్రీనివాసును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో జయకృష్ణ ఆసుపత్రి చైర్మన్ గా మాట్లాడారు. గిరిజనుల ఆరోగ్యం, విద్యా వైద్యపట్ల ఈ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందన్నారు. నిధులు కొరత లేకుండా ముఖ్యమంత్రి చెంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటిశాఖా మంత్రి లోకేష్ గారు విడుదల చేస్తున్నారని జయ కృష్ణ తెలిపారు బిల్స్ పెండింగ్ లో ఉన్నాయని కాంట్రాక్టర్స్ చెబుతున్నారని, గత ప్రభుత్వం లో అలా జరిగిందని, ఈ ప్రభుత్వ హయాంలో పనిచేసే కాంట్రాక్టర్లకు నిధులు కొరత లేదన్నారు. మార్చి నాటికి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు పూర్తి చేయాలని సంబంధత కాంట్రాక్టర్ కు, ఇంజనీరింగ్ అధికారులకు కోరారు. అలాగని నాన్యతలో రాజీ పడద్దోని జయకృష్ణ సూచించారు. ఇంపేషెంట్స్ కు పౌష్ఠికాహారం మెనూ చార్టు ప్రకారం అందించాలన్నారు, 100 పడకల ఏరియా ఆసుపత్రి , సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉన్నాయని సీతంపేట లో మెడికల్ కాలేజీ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి దృష్టిలో ఉంచామన్నారు. సికిల్ సెలమియా, తలసీలిమియా వ్యాధితో 180మంది గురికావడం భాధాకరమని ఎమ్మెల్యే జయకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. నిస్సహాయ స్థితిలో వైద్యఖర్చులు భరించ లేని గిరిజనులకు ముఖ్యమంత్రి సహాయ నిధి గూర్చి గిరిజనులను చైతన్య పర్చాల్సిన బాధ్యత వైద్య సిబ్బంది పై ఉందని, అలాంటి వారికి సాయం చేసేందుకు నేను సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. వైద్యులు, నర్సు, ఇతర సిబ్బంది నియామకం పై వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసికెళ్తానాన్నారు. తొలత ఆసుపత్రి సూపరెండెంట్ శ్రీనివాసరావు ఆసుపత్రి కి అవసరమైన మౌలిక సదుపాయాలు, అత్యవసర సేవలకు కొనుగోలు చేసిన వివరాలు, ఇంకా చైర్మన్ గా ఎమ్మెల్యే అనుమతి తో కొనుగోలు చేయాల్సిన జాబితాను ఎమ్మెల్యే కు వివరించారు. ఆశావర్కర్లకు మెడికల్ కిట్స్ ఇవ్వడం లేదని, అవసరం లేకున్నా సిజేరియన్ ఆపరేషన్లు చేస్తున్నారని కమిటీ సభ్యురాలు బి. సంధ్యా రాణి సభ దృష్టికి తెచ్చారు. తల్లీ బిడ్డ క్షేమం దృశ్యా సిజేరియన్ చేస్తున్నామని గైన కాలజిస్ట్ బాబులిచ్చారు.. ఆశావర్కర్ల విషయం ఐటీడీఅధికారులు చుకోవాలని శ్రీనివాస రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది,ఎంపిడిఓ గీతాంజలి, సెక్రటరీ రామకృష్ణ, కూటమి నాయకులు, సభ్యులు చెంద్రశేఖర్, నగేష్, రంగనాధ్, గంటాసుధ, సర్పంచ్ నీలయ్య, ఐటీడీఏ టీడీపి కో ఆర్డినేటర్ ఇమరిక పవన్, జి సిసి చైర్మన్ రామారావు, జనసేన మండల నేత విశ్వనాద్, తదితరులు పాల్గొన్నారు.




# అర్జీలుపై అధికారులుతో మాట్లాడుతా..

- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జయకృష్ణ

సీతంపేట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్



పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు వారి క్యాంప్ కార్యాలయం సీతంపేట లో సోమవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో మండలంలో గల పలు ప్రాంతాల నుంచి వచ్చినవారు తమ సమస్యలు తెలియచేశారు. శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ అర్జీలు స్వీకరించారు. తక్షణ పరిష్కారంకోసం అవసరమైన సమస్యలపై అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీతంపేట మండల కూటమి నాయకులు సర్పంచ్ నీలయ్య, గంటా సుధ, రంగనాథ్, రామారావు, మండల టీడీపీ అధ్యక్షులు మొఖలింగం, సూర్యారావు, వరలక్ష్మి, సంధ్యారాణి, చెంద్రశేఖర్, నగేష్, ఇమరిక పవన్, భరత్ రాజ్, సోడంగి, మురళి,మరియు కార్యకర్తలు పాల్గున్నారు.

# అన్నక్యాంటీన్‌కు రూ. 10వేలు వితరణ




కోటబొమ్మాళి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

కోటబొమ్మాళి మండల కేంద్రంలో గల తెలుగుదేశం కార్యాల యం అవరణలో పేదల కోసం ఏర్పటు చేసిన అన్న క్యాంటీన్‌కు టెక్కలి మండ లం తిర్లంగి గ్రామానికి చెందిన గండేటి గౌతమి ప్రసాద్‌లు సోమవారం రూ.10వేలును వితరణగా అందజే శారు. తన కుమార్తె రాగ సంహిత పుట్టిరోజు సందర్భంగా పేదప్రజలకు రూ. 5లకే భోజనం అందించే నేపధ్యంలో రూ.10లును అందజేశానని ఆయన తెలిపారు. ఈ మొత్తాన్ని అన్నా క్యాంటీన్ నిర్వాహకులు లాడి శ్రీనివాస్‌కు అందజేశారు.

# శివన్నామస్మరణతో మార్మోగిన శ్రీముఖ లింగం..

జలుమూరు, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్



ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీముఖ లింగేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు వంశధార నది తీరంలో వేకువ జామున స్నానం చేసి హర హర మహాదేవ శంభో శంకర అని స్మరించుసు స్వామిని దర్శించు కున్నరు. వేకువ జాము నుంచే క్యూలైన్లో నిల్చుని అన్నారు. కార్తీక మాసం చివరి రోజు పాడ్యమి సందర్భముగా శివ స్వాములు 40 రోజులు దీక్ష చేసి, ఇడుముల్లు అర్పించి స్వాములు కేశవ కండను వద్ద తలనీలాలు అర్పించి స్వామిని దర్శించుకుంటారు. ఆ సమయంలో జిల్లాలు, రాష్ట్రాలు నుండి వచ్చిన శివ స్వాములు అనేక ఇబ్బందులకు గురు అగునట్లు భక్తులు పేర్కొన్నారు. కేశవ ఖండన అపరిశుభ్రముగా ఉన్నందున భక్తులు ఇబ్బందులు పాలయ్యారు. ఈ విషయంలో దేవాదాయ శాఖ వారు గానీ, కమిటీ వారు గాని పట్టించుకోలేదు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎస్సై అశోక బాబు, సిబ్బంది పర్యవేక్షించారు. అదేవిధంగా అచ్చుతాపురం వైద్యాధికారి హనుమంతు సుజాత ఆధ్వర్యంలో శ్రీముఖ లింగేశ్వర స్వామి వారికి వచ్చిన భక్తులకు వైద్య సదుపాయములను చక్కగా నిర్వహించారు.

# సకాలంలో స్పందించిన పట్టణ సిఐ సతీష్ కుమార్



- గోమాతకు తప్పిన ప్రమాదం

బొబ్బిలి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:

సకాలంలో పట్టణ సిఐ కె సతీష్ కుమార్ స్పందించడం తో గోమాత కు ప్రమాదం తప్పింది. ఈ మేరకు ఎస్ ఎస్ ఎస్ డిగ్రీ కళాశాల ఎదురుగా కొత్తగా నిర్మిస్తున్న భవనం వద్ద ఉన్న గుంతలో ఈ ఆవు సోమవారం పడిపోవడం జరిగింది. కొంత మంది గ్రూపు లో అధికారులు స్పందించాల్సిందిగా కోరడం జరిగింది. అనంతరం సిఐ సతీష్ కుమార్ స్పందించడం తో గోమాత ను గొంతు నుంచి బయటకు తీయడం జరిగింది.

# పోలి పాడ్యమి, ఆఖరి కార్తీక మాసం కావడంతో కిటకిటలాడింది దేవాలయాలు

బొబ్బిలి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్:



పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆది వారం అర్ధరాత్రి నుంచి భక్తులు దగ్గర లో ఉన్న నది వద్దకు వెళ్ళి దీపారాధన చేయడం జరిగింది. పోలీ పాడ్యమి మరియు ఆఖరి కార్తీక సోమవారం కావడంతో పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న శివాలయంలో భక్తులతో కిటకిటలాడింది. భక్తులుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ధర్మకర్తలు చర్యలు తీసుకున్నారు.

# రీ సర్వేలో పాలుతో రైతులు అవస్థలు



బాడంగి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

మండలంలోని గొల్లాది గ్రామ పంచాయతీ మధుర గ్రామమైన కామన్నవలస గ్రామ రెవిన్యూ పరిధిలో గత ప్రభుత్వం నిర్వహించిన ల్యాండ్ రీ సర్వే కారణంగా రైతుల యొక్క ల్యాండ్ సర్వే నంబర్లు సుమారుగా 200 కానీ గత ప్రభుత్వం హయాంలో సుమారుగా 1100 సర్వే నెంబర్లు ఉన్నట్లు నమోదు చేశారు దీనితో అంతా తారుమార్తై, పూర్తిగా ల్యాండ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగిపోయింది. ల్యాండ్ కన్వెర్షన్, మ్యుటేషన్, 1బి, వంటి పనులు నిలిచిపోయాయి రైతులు అత్యవసరాలు కోసం పిల్లల చదువులు ఆడపిల్లల పెళ్లిళ్లు ఆర్థిక ఇబ్బందులు నుండి గట్టెక్కడం కోసం భూమి క్రయవిక్రయాలు చేసుకోవాలనుకుంటే రీ సర్వేలో లోపాల వలన నిలిచిపోయాయని దీనివలన తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆ గ్రామ రెవెన్యూ పరిధిలోని రైతులంతా సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఎంపీడీవో ఎస్ రామకృష్ణ, తాసిల్దార్ కే సుధాకర్ లకు వినతి పత్రం అందించారు ఈ సమస్య పరిష్కారం కోసం రైతులందరి తరపున టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయుని వలస ఎంపిటిసి పాలవలస గౌరుతహసీల్దార్ కార్యాలయం నుంచి సచివాలయం వరకు సుమారుగా 15 నెలల నుండి తిరుగుతున్నారని అయినప్పటికీ మా రైతులు యొక్క సమస్య పరిష్కారం కాలేదని ఇప్పటికైనా అధికారులు ఈ సమస్య కు పరిస్కారం చూపించాలని రైతులంతా కోరారు లేనియెడల ఈ సమస్య పరిష్కారం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కోరుకుతూ వారు అధికారులకు వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో పాలవలస గౌరు తోపాటు కామన్నవలస గ్రామ రైతులు బోను కొండయ్య, అప్పలనాయుడు, సూర్యనారాయణ, కొల్లి బంగారునాయుడు, తదితర సుమారుగా 25 మంది రైతులు పాల్గొన్నారు.

# తిప్పలవలసలో గొలుసు దుకాణాలపై దాడులు

- 33 మద్యం బాటిల్ల స్వాధీనం- ఇద్దరు అరెస్టు



పూసపాటిరేగ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

మండలంలోని తిప్పలవలస గ్రామంలో మద్యం గొలుసు దుకాణాలపై పోలీసులు దాడులను నిర్వహించి 33 మద్యం బ్యాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు అందిన సమాచారం ప్రకారం ఎస్సై దుర్గా ప్రసాద్ సిబ్బంది కలిసి తిప్పలవలంలో వేరు వేరు మద్యం గొలుసు దుకాణాలను నిర్వహిస్తున్న వారిపై దాడులను నిర్వహించి ఒక గొలుసు దుకాణం నుంచి 22 మద్యం బాటిల్‌లను, మరో మద్యం గొలుసు దుకాణం నిర్వహిస్తున్న వారి నుంచి 11 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## వర్షానికి నేలవారిన పంట..

# కన్నీటి పర్యంతమైన రైతులు





పూసపాటిరేగ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

ఆరుగాలం శ్రమించి పండించిన వరి పంట చేతికందాల్సిన సమయంలో వరుణుడు ప్రకోపానికి గురికావడంతో పండించిన పంట అంతా బూడిదలో పోసిన పన్నీరు అయినట్లు అయింది. పూసపాటిరేగ మండలంలోని వేలాది ఎకరాల్లో వరి పంటను పండించగా అధిక దిగుబడులు వస్తాయన్న తరుణంలో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురవడంతో రైతుల ఆశలు అడియాశలు అయ్యాయి. ఈ ఖరీఫ్ కాలంలో పండిన పంట ఎకరాకు 38 క్వింటాళ్ల వరకు వస్తాయని ఇప్పటికే వ్యవసాయ శాఖ అంచనాలు కూడా వేసింది. పంట బాగా పండిందన్న ఉత్సాహంలో రైతులు దిగుబడులు సాధించిన పంటలను అమ్ముకునేందుకు కోతలు కోసి పంట నూర్పిడి చేద్దామన్న తరుణంలో వర్షాలు ముంచి ఎత్తడంతో రైతులు గుండెల్లో పిడుగు పడినట్లు అయింది.పండించిన పంట అదే నేలపైనే నానుతుండగా, మరికొందరు రైతులు నానా కష్టాలు పడి తడివరి పనసలను దెబ్బలు పెట్టుకునే ప్రయత్నాలను సాగిస్తున్నారు. మరికొందరు రైతులు నేలపైనే కోసిన పంటలు ఉండగా చేలు మొలకలు ఎత్తకుండా ఉప్పునీటితో పిచ్చకారి చేస్తూ నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా వరుణుడు శాంతించుకుంటే పండిన పంటలన్నీ కృష్ణార్పణమేనని రైతులు దిగులు చెందుతున్నారు.

# తడిసిన వరి పంట పరిశీలన



బాడంగి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

మండలంలోని అచ్చియ్య పేట గ్రామంలో తుఫాన్ ప్రభావం వలన వర్షం కారణంగా తడిసిన వరి పంటను సోమవారం మండల వ్యవసాయాధికారి కే. శిరీష పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ ఈ వర్షాలకి వరి పనలు, కుప్పలు మీద తడవడం వల్ల మొలకెత్తి అవకాశం ఉన్నందున లీటర్ నీటికి 50గ్రాములు గడ్డ ఉప్పు కలిపి పిచికారీ చేయాలనీ రైతులతో ఆ విధంగా పిచికారీ చేపించారు. అపరాలు, మొక్కజొన్న పంటల్లో నీరు చేరే అవకాశం ఉంటే బయటకు పోయే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. 19-19-19 లీటర్ నీటికి 5గ్రాములు చొప్పున పిచికారీ చేసుకోవాలి ఏదైనా పురుగుమందుతో అపరాలు పంటలో ఎకరానికి 15నుండి20కిలోలు యూరియా వేసుకోవాలి దానివల్ల పంట ఎదుగుదల బాగుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆమె తో పాటు ఆర్ ఎస్ కెసిబ్బంది పాప, కిషోర్, రైతులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ క్రీడలో

# హై స్కూల్ విద్యార్థిని ప్రతిభ

బాడంగి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్



బాడంగి జడ్పీ పాఠశాలకు చెందిన కొయ్యాన జ్యోతి కాకినాడలో జరిగిన స్టేట్ సాఫ్ట్ బాల్ అండర్ 17 బాలికల విభాగంలో విశేష ప్రతిభ చూపి మన జిల్లా జట్టు రాష్ట్ర ప్రథమ స్థానం రావటంలో ముఖ్య భూమిక వహించింది. ఈ సందర్భంగా జ్యోతిని సోమవారం పాఠశాల హెచ్ఎం సత్యాన్నారాయణ ఇంచార్జ్ హెచ్ఎం తెంటు వెంకట లక్ష్మి, పిడి బంగారునాయుడు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## తుఫాన్ కారణంగా

# తడిసిన పంటలను పరిశీలించిన అధికారులు



లక్కవరపుకోట, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

మండలములో పేయంజల్ తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాల కారణంగా నీట మునిగిన పంటలను సోమవారం ఏ డి ఏ ఎల్ విజయ తహసీల్దార్ ప్రసాద్ రావు ఏ ఓ లు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు తడిసిన కుప్పలను వరి పనులను పరిశీలించి నష్టాన్ని అంఛనా వేసారు అధికారులు ఎంతగా హెచ్చరించినా కొందరు రైతులు కోతలు కోసి కుప్పలు పెట్టకుండా వదిలేసారు అటువంటి పంటల వర్షానికి తడిచి పడాయి పోయాయని ఎన్ని హెక్టార్లలో పంట పోయింది అనేది పరిశీలిస్తున్నట్లు ఏ ఓ తెలిపారు తుఫాన్ పుదిచ్చేరి వద్ద తీరం దాటినా దాని ప్రభావం తగ్గలేదు అని ఇంకా వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరన శాక తెలిపినట్లు రైతులు పంటల పట్ల అప్రమత్తముగా ఉండాలి అన్నారు.

# ఐటీడీఏ గ్రీవెన్స్‌కు 53 వినతులు

- ఐటీడీఏ పీఓ యశ్వంత్ కుమార్ రెడ్డి



సీతంపేట, డిశంబర్ 2, మేజర్‌న్యూస్

సీతంపేట ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సీతంపేట ఐటిడిఎలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పరిధిలోని గిరిజన ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలను సమర్పించారు.సీతంపేట మండలం కుంబి గ్రామానికి చెందిన కూరంగి రామారావు వ్యవసాయ పైపులు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.నల్లరాయిగూడ గ్రామానికి చెందిన బి.నూకయ్య గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి భవనాన్ని మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.ఇరపాడు కొత్తగూడ గ్రామానికి చెందిన సవర సీతమ్మ వితంతు పింఛను మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.బుక్కిడిగూడ గ్రామస్తులు తమ గ్రామములోని నీటి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు.కొత్తూరు మండలం పెద్దరాజపురం గ్రామానికి చెందిన సవర గౌతమి పవర్ వీడర్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.జామితోట గ్రామం నుండి కొండాడ గ్రామం వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు.కుడ్డపల్లి గ్రామానికి చెందిన సవర గోపాలం మినీ ట్రాక్టర్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. వలగజ్జి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు టార్పాలిన్ మంజూరు చేయాలని ప్రతిపత్రం సమర్పించారు.కొత్తూరు మండలం చీపురుపల్లి గ్రామానికి చెందిన సవర రవికుమార్ మేకల లోన్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.గులుమూరు గ్రామానికి చెందిన సవర సీతమ్మ కుట్టు మిషన్ మంజూరు చేయాలని మంత్రి సమర్పించారు. హిరమండలం మండలం పుట్టిగాం గ్రామస్తులు తమ ఊరికి రచ్చబండ నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు. భామిని మండలం సొలికిరి గ్రామానికి చెందిన కద్రక సరోజిని తనకు అటెండర్ పోస్టు ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రమాదేవి, డిడి అన్నదొర పిహెచ్ఓ వెంకట్ గణేష్, వెలుగు ఏపీడి సన్యాసిరావు, డిప్యూటీ డిఈవో నారాయుడు, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలు ప్రగతిపై ఎంపీడీవో రామకృష్ణ సమీక్షా

బాడంగి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

మండలంలోని 25 గ్రామపంచాయితీలు ప్రగతి పై ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన పల్లె పండుగ పనులు పురోగతి, అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు నిర్మాణాలు, హౌసింగ్ మ్యాన్ డేస్ ఇచ్చే విధంగా చర్యలు, శానిటేషన్ సర్వే లో గుర్తించిన లోపాలను సవరించుట,కమ్యూనిటీ శానిటరీ భావననిర్మాణాలు ఎస్ బి ఎం లో కచ్చితంగా సాంకేతిక సహాయం అందించే విధానం పైన గ్రామాల్లో మరుగుదొడ్లు లేనివారికి ఇంతవరకు మంజూరు కానీ వారికి శాంక్షన్ చేసే అవకాశం ఉంది కనుక అర్హత ఉన్నవాళ్లు ను గుర్తించుట తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఎంపీడీవో సకాలంలో నిర్మాణాలు నాణ్యంగా సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ పారదర్శకంగా ఈ సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలన్నిటిని పూర్తిచేయాలని ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు బాడంగి తదితర గ్రామాల్లో ఎంపీడీవో క్లోరినేషన్, వాటర్ టెస్టింగ్ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎఇ, పి ఆర్ ఏ ఈ ఆర్డబ్ల్యుఎస్ డి ఎస్ శేఖర రావు, ఏ పీ ఓ విజయలక్ష్మి, ఇఓపి అండ్ ఆర్ డి సూర్యనారాయణ హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు



# దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి

- దేవాదాయ శాఖలో పనిచేస్తున్న అన్యమతస్తులను తొలగించాలి.?- ట్రస్ట్ బోర్డ్ లో రాజకీయ ప్రమేయం లేకుండా హిందువులనే నియమించాలి- హిందూ దేవాలయాలపై , హిందువులపై దాడులు చేస్తున్న వారిని శిక్షించాలి - దేవలయ భూముల్లో అన్యమతస్తుల ఆక్రమ కట్టడాలను తొలగించాలి- జనవరి 5న జరగనున్న హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయాలి- మూడు జిల్లాల విశ్వహిందూ పరిషత్ విభాగ్ కాళ్ల నాగభూషణరావు



మక్కువ, డిసెంబర్ 2 , మేజర్‌న్యూస్

హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని , దేవాలయాల్లో , దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న అన్యమతస్తులను తొలగించాలని విశ్వహిందూ పరిషత్ విభాగ్ శ్రీకాకుళం , విజయనగరం , పార్వతీపురం జిల్లాల కార్యదర్శి కాళ్ల నాగభూషణరావు , ధర్మ ప్రచారక్ ధూపం శంకర్రావు డిమాండ్ చేశారు . ఆదివారం సాయంత్రం పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం శంబర గ్రామ శ్రీరామ మందిరం వద్ద హైందవ శంఖారావం పిలుపు సభ నిర్వహించారు. స్థానిక కన్వీనర్లు గంజి కాశి నాయుడు , పూడి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించి , హిందువుల మనోభావాలు కాపాడాలని వారు కోరుతున్నారు. దేవాలయాలతో పాటు , దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఉద్యోగాలు చేస్తున్న అన్యమతస్తులను తొలగించాలని వారి డిమాండ్ చేస్తున్నారు. ఆయా శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను సైతం హిందువులని మాత్రమే నియమించాలన్నారు. రాజకీయాలతో ప్రేమేయం లేకుండా ధర్మకర్తల మండల సభ్యులను హిందూ దైవ భక్తులను మాత్రమే నియమించాలని వారి సందర్భంగా కోరుతున్నారు. హిందూ దేవాలయాలపై , హిందువులపై ఉన్మాదంతో దాడులు చేస్తున్న వారిపై కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. దేవాలయ భూముల్లో అన్యమతస్తుల నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించాలన్నారు. అంతేకాకుండా దేవాలయ పరిసరాల్లో దుకాణాలన్నీ హిందువులకు మాత్రమే కేటాయించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు. దేవాలయాల్లో పూజ , ప్రసాద కైంకర్య సేవలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. హిందూ దేవాలయాల నిర్వహణపై ధర్మాచార్యుల తయారుచేసిన విధివిధానాలను అమలు చేయాలని కోరుతున్నారు. దేవాలయాల ఆదాయాన్ని ధర్మ ప్రచారానికి, సేవలకు ఉపయోగించాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో పూజ్య ధర్మాచార్యుల ఆశీస్సులతో జనవరి 5వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టనున్న ఉద్యమంలో భాగంగా విజయవాడలో తలపెట్టిన "హైందవ శంఖారావం " సభ విజయవంతం చేసేందుకు ప్రతి హిందువు హాజరుకావాలని ఈ సందర్భంగా శ్రీకాకుళం , విజయనగరం , పార్వతీపురం జిల్లాల విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి కాళ్ళ నాగభూషణరావు , ధర్మ ప్రచారక్ ధూపం శంకర్రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.... గంజి కాశినాయుడు , పూడి కృష్ణమూర్తి , శంబర ఎంపీటీసీ తీళ్ల పోలినాయుడు, పూడి లక్ష్మణరావు , కొల్లి ప్రసాదరావు , తీళ్ల తిరుపతిరావు, తీళ్ల సింహాచలం, తీళ్ల గణపతి , పుర్రు నారాయణ, గంజి బుచ్చినాయుడు మాస్టారు , గంజి తిరుపతి నాయుడు , దొడ్డి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# శంబర బాధితురాలకు.. మంత్రి సంధ్యారాణి భరోసా..

- ఇల్లు తొలగించే లేదని స్పష్టీకరణ- రెండు అడుగులు ఇవ్వాలని సూచన

మక్కువ, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్



సాలూరు నియోజకవర్గం పరిధిలో గల మక్కువ మండలం , శంబర గ్రామానికి బాధితురాలు ముగడ అమ్మడమ్మకి మంత్రి గుమ్మడి సంధ్యారాణి భరోసా ఇచ్చారు. శంబర గ్రామ ప్రధాని వీధిలో సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా ఆమె ఇల్లును తొలగించాలని స్థానిక నాయకులు కొంతమంది హై డ్రామా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నాడు కొంతమంది బయట వ్యక్తులు అనగా ఈ వీధికి సంబంధం లేని వ్యక్తులు ఆమె ఇంటిపై మూగమూడిగా దాడి చేసి ఇల్లును తొలగించాలని , రోడ్డుకి ఇరువైపుల ఉన్న ఇళ్ల నిర్మాణాలను తొలగించాలని నానా హంగామా చేశారు. అంతేగాక ఆమెపై కూడా దుర్భాషలాడడం వంటి చర్యలు చేపట్టారు. ఇందుకు గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు కూడా సహకరించి బాధితురాలి ఇల్లును తొలగించాలని పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో బాధితురాలు ముగడ అమ్మడమ్మ గత్యంతరం లేక సోమవారం ఉదయం గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని వారి క్యాంపు కార్యాలయంలో కలిశారు. తమకు జరిగిన అన్యాయంపై , తమపై ఉక్రోషం వెళ్లగొచ్చుతున్న నాయకులు వివరాలు వెల్లడిస్తూ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ముందు బాధితురాలు మొర పెట్టుకోవడం జరిగింది. దీంతో స్పందించిన మంత్రివర్యులు నీ ఇల్లు ఎవరు తీసుకోవడం జరగదు. అక్కడ జరుగుతున్న వ్యవహారం అంతా తమకు తెలుసునని మంత్రి తెలిపినట్టు తెలిసింది. అయినప్పటికీ కాల్వ నిర్మాణానికి స్వల్పంగా అడ్డు తగులుతున్న తమ ఇంటికి సంబంధించిన రెండు అడుగుల గోడను ఇవ్వాలని బాధితురాలని మంత్రి కోరినట్టు తెలిసింది. ఇందులో భాగంగా ముందుగా గోడను నిర్మించిన పెద్దపనే , రెండు అడుగుల స్థలం తొలగింపు చేయాలని , గోడ తొలగింపు సమయంలో సమయంలో ఇంటికి ఏ విధమైన నష్టం జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్కు మంత్రివర్యులు స్వయంగా ఫోన్ చేసి తెలిపినట్టు బాధితురాలు తెలిపారు. ధైర్యంగా ఉండాలని మిగతాదంతా నేను చూసుకుంటానని ఆమె బాధితురాలకు హామీ ఇచ్చినట్టు బాధితురాలు తెలిపారు. అంతేగాక అవకాశం ఉంటే ఇంటి పట్టాను కూడా మంజూరు చేసేందుకు కృషి చేస్తానని మంత్రివర్యులు హామీ ఇచ్చినట్టు తెలిసింది. దీంతో గత వారం రోజులుగా బాధిత్రాలు ముగడ అమ్మడమ్మ ఇల్లు తొలగించాలన్న జరుగుతున్న హైడ్రామాకు మంత్రి జోక్యంతో తెరపడింది. మంత్రి గుమ్మడి సంధ్యారాణి బాధితురాలు పట్ల , ప్రధాన నడివీధి ప్రజల పట్ల చూపిన ఆప్యాయతపై బాధితురాలతో ఇక్కడ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా బాధితురాలు వెంట గ్రామానికి చెందిన నైదాన తిరుపతిరావు , నైదాన సూర్యనారాయణ కూడా ఉన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలి

పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జెసికి వినతిపత్రం సమర్పణ



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో పెంచిన అన్ని రకాల విధ్యుత్ ఛార్జిలను తక్షణమే ఉపసంహరించాలని సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎం ఎల్, న్యూ డెమోక్రసీ, లిబరేషన్ నాయకులు రెడ్డి వేణు, తోట జీవన్న, బొత్స నర్సింగరావు, పోలా రమణి, పీ.సంగం, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్ లు డిమాండ్ చేసారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ సోబిక కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఎటువంటి విధ్యుత్ భారాలు ప్రజలపై వేయబోమని చెప్పి విద్యుత్ చార్జీలు పెంచడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎప్పుడో వినియోగించిన విద్యుత్ కు ఇప్పుడు ట్రూ అఫ్ చార్జెస్ పేరుతో ప్రజల నుండి డబ్బులు విద్యుత్ చార్జెస్ రూపంలో అదనపు వసూళ్లు చేయడం అర్థం లేదని అన్నారు. ప్రజల నుండీ ముందస్తుగా ఎటువంటి ప్రజాభిప్రాయం లేకుండా విధ్యుత్ చార్జీలు పెంచడం సరైంది కాదని వీరు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ మేరకు రాష్ట్రంలో పెంచిన విధ్యుత్ ఛార్జీలను తగ్గించకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు చేపడతామని అన్నారు.

## నూతన బస్సు షెల్టర్

# ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలిరూరల్, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

బొబ్బిలి మండలం పిరిడి గ్రామంలో కీర్తిశేషులు కొల్లి లక్ష్మి జ్ఞాపకార్ధంగా ఆమె భర్త కొల్లి రామినాయుడు నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ ను సోమవారం మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణీకులు బస్సు షెల్టర్లు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొత్స కాశినాయుడు,కొల్లి రామకృష్ణ,నిరంజన్, బొత్స పైడితల్లి, జే సి ఎస్ కన్వీనర్ తమ్మి రెడ్డి దామోదర్ ,తదితరులు పాల్గొన్నారు.



## స్టేట్ సాఫ్ట్ బాల్ విజేతలుగా

# నిలిచిన బొబ్బిలి అమ్మాయిలు

బొబ్బిలి, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్

బెస్ట్ ప్లేయర్‌గా సుప్రియ నిలిచిందని పిడి వెంకట నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి లో అండర్ 17 బాలికల సాఫ్ట్ బాల్ పోటీలు కాకినాడ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో విజేతలుగా విజయనగ ఉండటం నిలవడం జరిగినది. స్థానిక ఈస్ట్ గోదావరి జట్టును 10 -0 తేడాతో ఓడించి ఛాంపియన్స్ గా నిలుచిందని చెప్పారు. గడచిన ఐదు సంవత్సరాలు గాను విజయనగరం జిల్లా బాలికల జట్టు ఛాంపియన్స్ గా నిలుస్తూ వస్తున్నది. అండర్ 17 బాలికల జట్టులో 9 మంది మెయిల్ టీం లో అందులో 5 మంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పారాది విద్యార్థులు. ఈ విద్యార్థులను అభినందిస్తూ సత్యనారాయణ పిడి వెంకట్ నాయుడు వాళ్లకి శుభాకాంక్షలు తెలియజేశారు. సుప్రియ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినది 6,7,8,9, జనవరి 2025 ఈ జాతీయ స్థాయి పోటీలు మహారాష్ట్రలో జలగం లో జరుగుతుందని చెప్పారు.

